



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు 06


వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై

## ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య.



2లో

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు

## వేగవంతం చేయాలి

- ప్రభుత్వం వైద్యరంగ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుంది
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది
- సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**కన్నెపల్లి, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కన్నేపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

మిగితా. 2లో

గ్రామ పంచాయతీ ఎన్నికలపై సమావేశం

## నిర్వహించిన కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్,ఆగస్టు 28,సూర్య మేజర్ న్యూస్**




గ్రామ పంచాయతీ ఎన్నికల - 2025 నిర్వహణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షాకలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయనైనదని, వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు ప్రచురణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిన్న 28.08.2025 గురువారం ఓటర్లు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురించడం జరిగినదని, అట్టి జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో ఈ నెల 28 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో అభ్యంతరాలను తెలపాలని, అభ్యంతరాలను స్వీకరించిన ఎంపీడీవోలు పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ జై జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలెక్టర్ కు ఆమోదం కొరకు సమర్పించాలని అన్నారు. సెప్టెంబర్ 2న ఓటర్లు, పోలింగ్ తుది ముసాయిదా జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ప్రచురించబడునని తెలిపారు. మండల స్థాయిలో 30న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ఆర్డీఓ స్రవంతి, డీపీవో రమేష్, ఫణీంద్ర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## వర్షాల వల్ల ప్రజలకు

ఇబ్బందులు లేకుండా చర్యలు

- లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దు
- వరదల కారణంగా ఎవరూ ప్రవాహం నీటిలోకి వెళ్లకూడదు
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ఆమె ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్‌తో కలిసి బైంసా పట్టణంలోని రావుల్‌నగర్, ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో అధికంగా రావడంతో గేట్లు ఎత్తి

మిగితా.. 2లో

జిల్లాలో భారీ వర్షాల వలన కలిగిన

## నష్టాలపై నివేదికలు సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా కలిగిన నష్టాలపై పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.



శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి జిల్లాలో ఇటీవల గూర్చిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై, ఆగస్టు నెలలలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల పరిధిలోని రహదారులు వరదనీటి తాకిడికి కోతకు గురయ్యాయని, కల్వర్టులు తెగిపోయినందున వాటి నష్టాల నివేదికను అందించాలని తెలిపారు.

( మిగితా... 2లో )

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**సిరికొండ,సూర్య మేజర్ న్యూస్**




సిరికొండ మండలంలోని చిమ్మన్ గూడి గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్టు సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై పూజ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామంలోని మూడు ఇళ్లలో దాచిపెట్టిన గుడుంబాను స్వాధీనం చేసుకోగా, వ్యవసాయ క్షేత్రంలో నిల్వ ఉంచిన డ్రమ్ములను ధ్వంసం చేశారు. మొత్తం 20 లీటర్ల గుడుంబా ను ధ్వంసం చేసినట్లు పోలీసులు వెల్లడించారు ముగ్గురు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై పూజ మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారు చేయడం, అమ్మకాలు జరపడం కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సిరికొండ మండలాన్ని గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎవరైనా ఇలాంటి



కార్యకలాపాలను గమనిస్తే వెంటనే సమాచారమివ్వాలని హెచ్చరించారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగిన గోదావరి... మునిగిన పంట పొలాలు

**వీక్షకులకు పలు సూచనలు చేసిన ఎస్.ఐ.**

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 29 సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంసాగర్ గేట్లు ఎత్తివేయడంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల గుండా ప్రవహిస్తున్న గోదావరి పొంగిపొర్లింది. పంట పొలాలు గోదావరి నీటిలో మునిగిపోయినవి. ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో గల గోదావరి పొంగడంతో ఎల్లమ్మ గుడి పరిసర ప్రాంతాలు జలమయమైనవి. గోదావరిని వీక్షించడానికి వచ్చినవారికి ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ పలు సూచనలు చేసినారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడం వలన ఎవరు దాని దరిదాపులోకి వెళ్ళవద్దని అన్నారు. గోదావరిని వీక్షించేవారు దూరం నుండే వీక్షించాలని తెలిపినారు. గోదావరి వద్ద ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండటానికి పోలీస్ సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపినారు.



సూర్య
www.suryaa.com
శనివారం 30 ఆగస్టు 2025

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- ప్రభుత్వం వైద్యరంగ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుంది - ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది**
**- సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**



ప్రభుత్వం వైద్యరంగ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి జ్వర బాధితులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య.**

**బెల్లంపల్లి, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సందర్శించి వంటశాల, సామాగ్రి నిలువ చేసే ప్రదేశం, భోజనశాల, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించి విద్యార్థులతో కలిసి ఉపహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీ భవిష్యత్తు నిర్మాణం మీ చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి అని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భీమిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కలెక్టర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులైన వారందరికీ చదువు నేర్పించేందుకు వాలంటరీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 10వ తరగతి పూర్తి చేయని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదివి ఇంటర్మీడియట్ పూర్తి చేసేలాగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్, మండల విద్యాధికారి కృష్ణమూర్తి, ఫుల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎ.పి.ఎం. బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**- లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దు**
**- వరదల కారణంగా ఎవరూ ప్రవాహం నీటిలోకి వెళ్లకూడదు**
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మొదటి పేజీ తరువాయి...**

నీటిని దిగువకు వదిలడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 91005 77132 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, వరదల కారణంగా ఎవరూ ప్రవాహం



నీటిలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అనంతరం భైంసా మండలంలోని దేగామ వంతెనను కలెక్టర్, ప్రత్యేక అధికారి పరిశీలించారు. వంతెన పరిసర ప్రాంతాలలో వరద పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడుతూ వరద నీటిప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కుంటాల మండలంలోని అందకూరు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదల వల్ల వంతెనలు, రహదారులు సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న చోట త్వరలోనే శాశ్వత మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్శనలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఆర్ అండ్ బి డిఈ సునీల్, మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు. గిరిజన

## హక్కుల పోరాట యోధుడు కోట్నాక్ భీమ్రావు

**వాంకిడి ఆగస్టు 29,సూర్య మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించి, గిరిజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయ నేత, మాజీ మంత్రి కొట్నాక భీమ్రావు 23వ వర్ధంతి శుక్రవారం ఘనంగా జరిగింది. వాంకిడి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఈ వర్ధంతి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భీమ్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ భీమ్రావు నిస్వార్థ సేవా తత్వంతో ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారని, గిరిజనుల సంక్షేమానికి తన ప్రాణం అర్పించారని అన్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన మొదటి గిరిజనుడు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకోవడం ద్వారా గిరిజనుల రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో అనేక గిరిజన నాయకులు ఎదిగి ప్రజాసేవలో నిలదొక్కుకున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొట్నాక భీమ్రావు సాధారణ కుటుంబం నుంచి రాష్ట్ర మంత్రివర్గంలోకి చేరడం గిరిజన సమాజానికి గర్వకారణమని, ఆయన చూపిన దారిలో నేటి నాయకులు నడవాలని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, కష్టనష్టాలు, ప్రజల పట్ల చూపిన మమకారం గిరిజన తరం తరాలకు మార్గదర్శకమని అన్నారు.
ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జాబ్రె పెంటు, డివిఎంసి సభ్యులు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సీనియర్ నాయకులు వనపర్తి సదాశివ్, బంబారా గ్రామానికి చెందిన కుర్ర బ్రహ్మయ్య, కోమటిగూడ గ్రామానికి చెందిన మారుతి, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**నిర్మల్,ఆగస్టు 29,సూర్య మేజర్ న్యూస్ :**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా (మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి) జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యన్.టి.ఆర్ మినీ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన సీయం కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి



పథకాలు సాధించిన క్రీడాకారులను అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్బంగా డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ భారత క్రీడలకు చేసిన సేవలు అమోఘమని, ఆయన స్ఫూర్తితో ప్రతి క్రీడాకారుడు కృషి చేస్తే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమని అన్నారు. జిల్లాలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి క్రీడల శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్, ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మనాభ గౌడ్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ అన్నపూర్ణ గౌడ్, ట్రస్మా అధ్యక్షులు చంద్ర గౌడ్, పెటా సెక్రటరీ భోజన్న, పెటా అధ్యక్షుడు భూక్యా రమేష్ తదితరులు క్రీడల ప్రాధాన్యాన్ని వివరించారు. జిల్లా వ్యాప్తంగా పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## జిల్లాలో భారీ వర్షాల వలన కలిగిన నష్టాలపై నివేదికలు సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**మొదటి పేజీ తరువాయి...**

సాగునీటి ప్రాజెక్టుల కాలువలు గండ్లు పడ్డాయని, భారీ వర్షాల వలన ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో 15 వేల ఎకరాలలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని, విద్యుత్ శాఖ పరిధిలో స్తంభాలు పడిపోవడం, తీగలు తెగిపోవడం, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చనిపోయిన పశువులు, మేకలు, గొర్రెల ఫోటోలతో కూడిన వివరాలను వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ఇతర శాఖలలో జరిగిన నష్టాలను నివేదిక రూపంలో అందించినట్లయితే బాధితులకు పరిహారం అందించేందుకు నిధుల మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడాల్లో రాణించాలి

**- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం .**

**ఆదిలాబాద్,ఆగస్ట్ 29,సూర్య మేజర్ న్యూస్:** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా టిటిడి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ గేడం నగేష్ ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జ్యోతి



ప్రజ్వలన చేశారు. భారత గొప్ప హాకీ క్రీడాకారుడు మెజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఎంపీ నగేష్ క్రీడా మహోత్సవం లాగిన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల వలన జిల్లాలో క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చే దిశగా ముందడుగు వేస్తాయని, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు తోడ్పడతాయని, మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీ జట్లకు ఒలింపిక్స్ లో మూడు బంగారు పతకాలు అందించి దేశ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేశారనీ అన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్నిజరుపుకుంటామని అన్నారు. క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొంటారని, పోటీతత్వం, సహకారం , శారీరక శ్రేయస్సు యొక్క శక్తివంతమైన జ్ఞాపకార్థం. ఈ ప్రత్యేక రోజు క్యాలెండర్‌లో మాత్రమే కాదు, హాకీ మైదానంలో అతని మాయ సామర్థ్యాలు ఒక దేశాన్ని మెల్కొల్పిన మేజర్ ధ్యాన్ చంద్ వారసత్వానికి సంతోషకరమైన వేడుక అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థిమ్జాతీయక్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని, 'ఏక్ గంటా, ఖేల్ కే మైదాన్ మే' (ఒక గంట, ఆట స్థలంలో) అనే థీమ్ తో 'ఫిట్ ఇండియా' ఉద్యమంల మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా కొనసాగనుంది. ఈ ఉద్యమం ఆగస్టు 31 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,పార్థసారథి,అధికారులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి

## - పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సంక్షేమానికి ప్రజా పాలన ద్వారా కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో



వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 7 లక్షల నుండి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరదల కారణంగా ప్రతి సంవత్సరం మాత శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిసారి వారి సంక్షేమం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడం బాధాకరమని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి అయిన తర్వాత మాతా శిశు ఆసుపత్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నుండి తరలిస్తున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఎయిర్ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో అవసరమైన నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యలో వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ నుండి 5.50 లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటితో పాటు జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని



కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 179 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో 30 కోట్ల రూపాయల వరకు పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందని, డిసెంబర్ 31వ తేదీన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు.జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పిడుగుపాటుకు గురై వైద్య సేవలు పొందుతున్న కోటపల్లి మండలానికి చెందిన రాజమల్లును పరామర్శించి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గడ్డం వెంకటస్వామి (కాకా) ట్రస్ట్ తరఫున ఆసుపత్రికి కుర్చీలను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అనంతరం జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్, వేలాల గ్రామాలలో వరద నీటి కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. భారీ వర్షాలతో వరద నీటి కారణంగా నీట మునిగిన పంటల వివరాలు, సంబంధిత రైతుల వివరాలతో పూర్తి స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదికలో అర్హులైన రైతుల వివరాలు మాత్రమే ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో యూరియా, ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, కార్యచరణ ప్రకారం అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు. వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలోని ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

## - గత ప్రభుత్వంలో డీడీలు కట్టిన వారందిరికి వెంటనే న్యాయం చేయాలి - ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్.

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఎంసీపిఐయూ పార్టీ కార్యాలయంలో పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో 1987లో మున్సిపాలిటీ ఆవిర్భవిస్తే 38 సంవత్సరాలు కావస్తున్నా కూడా ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా బెల్లంపల్లి పరిస్థితి మాత్రం మారడం లేదు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకున్న కూడా ఇండ్లకు విలువ లేకుండా పోయింది. బ్యాంకులకు వెళ్లి లోన్ తీసుకుందామంటే నయా పైసా కూడా ఇవ్వమని తెగేసి చెప్పే పరిస్థితి




ఏర్పడింది. బెల్లంపల్లి పట్టణంలో గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో చాలా మంది బ్యాంకులలో డీడి ల పేరుతో కొన్ని లక్షల రూపాయలు కట్టి ఎదురుచూస్తున్న పరిస్థితి కావున బెల్లంపల్లిలో ఉన్న ప్రజలకు న్యాయం చేయాలంటే జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్, బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి బెల్లంపల్లిలోని ఇండ్లకు పట్టాలు ఇప్పించి, బెల్లంపల్లి లోనీ ఉన్న ఇండ్లకు యాజమాన్యపు హక్కు కల్పించాలని ఎన్సీపీఐయు పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనియెడల పార్టీలకతీతంగా బెల్లంపల్లి పట్టణ ప్రజలను కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

# జూదరుల అరెస్టు

**నస్పూర్, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణంలోని న్యూ నాగార్జున కాలనీ, క్వార్టర్ నెంబర్ 3204 లో, గురువారం సాయంత్రం పేకాట ఆడుతుండగా, ఐదుగురిని పట్టుకున్నామని, నస్పూర్ ఎస్సై యు ఉపేందర్ రావు పేర్కొన్నారు. పేకాట ఆడుతున్నారని తమకు సమాచారం రావడంతో, దాడి చేసి పట్టుకున్నామని, సల్లూరి రాజ్ కుమార్, ఆవుల శ్రీనివాస్, బొజ్జం రాజు, రవి, ఎండి రిజ్వాన్, ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూపాయలు 25730 నగదు, మూడు సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# వరదలతో ముధోల్ నియోజక వర్గానికి భారీ నష్టం

## -నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి
## - అసెంబ్లీలో వరద నష్టం పై ప్రస్తావిస్తా
## - ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**ముధోల్ , ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్:**

భారీ వర్షాలతో ముధోల్ నియోజకవర్గం లో భారీ నష్టం జరిగిందని,



ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. రేపు వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వరద నష్టం పైనే మాట్లాడినున్నట్లు చెప్పారు. పంటలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయని రైతాంగానికి తక్షణ పరిహారం ప్రభుత్వం అందించేలా మంత్రులను, రాష్ట్ర ముఖ్యమంత్రి కి విన్నవిస్తానన్నారు. నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తానని, రోడ్లు, జనావాసాలు దెబ్బ తినడంతో పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు. వీరికి సహాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరాం

**బోథ్,ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్:** అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ



విచార్ విభాగ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ నేతృత్వంలో బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. శుక్రవారం సోనాల మండలంలోని ఘన్పూర్ గ్రామంలోని బీఆర్ఎస్, బీజేపీ, కార్యకర్తలు అర్జున్, పాండురాంగ్, సదాశివ్, దత్త, గజానన్, గణేష్, విట్టల్, పురుషోత్తం, తెలంగ్ రావ్, సోమన్న, బాలాజీ, సంతోష్,, కృష్ణ, హరి సింగ్, బాల్ సింగ్, తదితరులు పెద్ద మొత్తంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు అయితే నేమి, 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అయితేనేమి, రెండు లక్షల లోపు రుణమాఫీ అయితే నేమి, అదేవిధంగా, ఎకరాకు 6000 రూపాయల రైతు భరోసా, మరియు, ముఖ్యంగా రేషన్ కార్డులు, ప్రతి వ్యక్తికి కూడు గూడు అవసరాన్ని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లయితేనేమి, సన్న బియ్యం అయితే నేమి ఈ పథకాలాన్ని పేదలకు అంది పేదలు చాలా సంతోషంగా ఉన్నారని పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందుకోసమే పార్టీలో చేరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల పోతన్న, కసిరే పోతన్న, సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్, ఆత్మ డైరెక్టర్, శ్రీధర్ ముండే, పిఎసిఎ డైరెక్టర్ పోశెట్టి, అమృత్ రావ్, రాజేష్, చెట్ల పెల్లి సుదీర్, జ్ఞానేశ్వర్, మాధవరావు పటేల్, మాజీ సర్పంచ్ రాందాస్, అంకుష్, భీమ్రావు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు సమర్పించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఓటర్ల ముసాయిదా జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 తేదీలోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఓటర్ల జాబితా అభ్యంతరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేయడం జరిగిందని, ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 28వ తేదీన అన్ని గ్రామపంచాయతీలలో, మండల కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 30వ తేదీన అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటరు జాబితాలోని పేర్లు, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 31 వ తేదీన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2 వ తేదీన తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గ్రామీణ ఓటర్లు 3 లక్షల 53 వేల 904 మంది ఉన్నారని, 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డులు ఉన్నాయని తెలిపారు. స్థానిక సంస్థలలో అర్హత గల ఓటర్లు తమ ఓటు అవకాశాన్ని వినియోగించుకునే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మి నారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ ఎన్నికలలో గెలిచిన ఎస్పిఆర్

**కాసిపేట, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ (అదాని) ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ ఎన్నికలలో కొక్కిరాల సత్యపాల్ రావు విజయం సాధించారు.



యూనియన్ ఎన్నికలలో ఐదు యూనియను పాల్గొనగా రెండు యూనియన్ల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. మొత్తం 266 ఓట్లు ఉండగా 257 మంది నేరుగా, తొమ్మిదిమంది సీల్డ్ కవర్ ఓటు వేయాల్సి ఉంది. ఉదయం ఏడు గంటల నుండి మూడు గంటల వరకు పోలింగ్ జరిగింది. 265 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉత్కంఠ భరితంగా సాగిన పోలింగ్లో కొక్కిరాల సత్యపాల్ రావుకు 141 ఓట్లు రాగా, పుస్కూరి విక్రమ్ రావుకి 108 ఓట్లు వచ్చాయి. దీంతో ప్రత్యర్థి విక్రం రావు పై 33 ఓట్ల మెజారిటీతో సత్యపాల్ రావు గెలుపొందారు. అనంతరం సత్యపాల్ రావు మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు.

## గురుకుల పాఠశాల, కళాశాల భవనాల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న వారికి చదువులు కొనసాగేందుకు భవనాల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులు, మున్సిపల్ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల సిర్పూర్ - టి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల భవనం శిథిలావస్థలో



ఉన్నందున అక్కడి విద్యార్థులను ఉమ్మడి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో సర్దుబాటు చేసినందున విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆటంకం కలగకుండా కాగజ్ నగర్ పట్టణంలోని బాలాజీ నగర్‌లో గల సుప్రభాత్ పాఠశాల భవనంలో పాఠశాల/కళాశాలను కొనసాగించేందుకు అవసరమైన భవన సదుపాయం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిర్పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు విద్యా అభ్యసిస్తున్నారని, వారికి సరిపడా భవన సదుపాయం, తరగతి గదులు, వంటశాల, త్రాగునీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు ఉండేలా చూసి నివేదికలు అందించాలని తెలిపారు. ఆయా ప్రాంతాలలో ఉండే అద్దె వివరాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం వరంగల్ జోనల్ అధికారి అరుణకుమారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎ పి ఓ లు, ఎ పి ఎం లు, హౌసింగ్, ఇంజనీరింగ్ లతో జిల్లాలో కొనసాగుతున్న పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, వనమహోత్సవం, ఎన్నికల నిర్వహణ, పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, నిరుపేదలకు ఆర్థిక సహాయం, విద్యాసంస్థలు, వైద్య సిబ్బంది క్యాంప్ ల నిర్వహణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని




పాఠశాలలు, త్రాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజనం వంటశాల లు లేని పాఠశాలలు, బాలికలు, బాలురకు ప్రత్యేక మూత్రశాలలు లేని పాఠశాలలు, చాలా రోజుల నుండి పాఠశాలలకు హాజరు కాని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారీ వర్షాల వలన పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు దెబ్బతిన్నాయని, వాటి వివరాలను వెంటనే సమర్పించాలని తెలిపారు. వనమహోత్సవం 2025 కార్యక్రమాల లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, నివాస ప్రాంతాలు, అంతర్గత రహదారులు, మురుగు కాలువలలో పూడికతీత చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు దోమల వృద్ధిని నిరోధించేందుకు వర్షపు నీటి నిల్వలను తొలగించాలని, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఇల్లు నిర్మించుకోని వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాల, గురుకులంలో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి పనులు నిర్ణిత గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, హౌసింగ్ పి. డి. వేణుగోపాల్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఓటరు తుది జాబితా స్పష్టంగా ఉండాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**మంచిర్యాల,ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితా స్పష్టంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పంచాయతీ శాఖ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ముసాయిదా ఓటరు జాబితాపై అందిన అభ్యంతరాలను ఈ నెల 31 వ తేదీన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీన మండల స్థాయిలో మండల



పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో వార్డు, గ్రామపంచాయతీలలో ఓటర్ల మార్పుపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 30వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు, దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, 31వ తేదీన అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 16 మండలాలలో గల 306 గ్రామపంచాయతీలలో 2 వేల 680 వార్డులు ఉన్నాయని, 1 లక్ష 85 వేల 643 మంది పురుషులు, 1 లక్ష 91 వేల 11 మంది మహిళలు, 15 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు ఫేజ్ 1లో 1 వేయి 340 పోలింగ్ కేంద్రాలు, ఫేజ్ 2లో 1 వేయి 340 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముసాయిదా సిద్ధం చేయడం జరిగిందని, ఏదైనా పోలింగ్ కేంద్రం పరిధిలో 650 మంది ఓటర్ల కంటే అధికంగా ఉన్నట్లయితే సహాయ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను, దరఖాస్తులను పరిశీలించి సెప్టెంబర్ 2వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా రూపకల్పనలో అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**మావల,ఆగస్టు29, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్వగ్రామం మావల లోని ఈశ్వర్ గణేష్ మండలి వారిచే ప్రతిష్టించిన గణనాథుడికి నేడు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ఆయన సోదరులు ప్రశాంత్ రెడ్డి ఇరువురు దంపతులు స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, భారీ గరిక మాలతో స్వామివారిని అలంకరించడం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పటు గణేష్ మండలి నిర్వాహకులు, భక్తులు పాల్గొనడం జరిగింది.



## భారీ వర్షాలకు తెగిపోయిన మాదాపూర్ జాఫ్రాపూర్ రోడ్డు

**సోన్ ఆగస్టు 29 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్, జాఫ్రాపూర్ లను కలిపే రోడ్డు గురువారం భారీ వర్షాలకు తెగిపోయింది. నూతనంగా వేసిన తారు రోడ్డు భారీ వర్షాలకు దిగిపోవడం వల్ల ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. గత రెండు రోజుల



నుంచి భారీగా కురుస్తున్న వర్షాలకు మాదాపూర్ నుండి జాఫ్రాపూర్ వెళ్లే రోడ్డు, ఇరువైపులా రోడ్డు కొట్టుకుపోవడంతో పాటు, మార్గమధ్యంలో కాలువలో నీటి ప్రవాహము అధికంగా రావడం వల్ల రోడ్డు తెగిపోయి, రోడ్డు మధ్యలో గండి పడింది. రోడ్డు తెగిపోవడం వల్ల ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ప్రతిరోజు మాదాపూర్ గ్రామస్తులు నిర్మల్ కు వెళ్లడానికి చాలా దగ్గరగా ఉండేదని, వెంటనే సంబంధిత అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పలువురు ప్రయాణికులు, గ్రామస్తులు అంటున్నారు.

## గిరిజన నిరుద్యోగ యువత కొరకు ఉచిత శిక్షణ

### - జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

**మంచిర్యాల,ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామీణ ప్రాంతాల గిరిజన నిరుద్యోగ యువత కొరకు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో డి. డి. యు.- జి. కె. వై. క్రింద ఉచిత శిక్షణ, హాస్టల్ వసతితో ఉద్యోగ ఇంటర్వ్యూను నిర్వహించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ) కొరకు బి. కాం. ఉత్తీర్ణులై ఉండాలని, కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ కొరకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీసింగ్ కొరకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్, సర్వీస్ కొరకు 10వ తరగతి/ ఐ. టి. ఐ. ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయసు 15- 30 సంవత్సరాల మధ్య ఉండాలని, అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారై ఉండాలని తెలిపారు. అభ్యర్థులకు 105 రోజుల పాటు ఆయా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల గిరిజన అభ్యర్థులు సెప్టెంబర్ 1వ తేదీ లోగా విద్యార్హతల ధ్రువపత్రాల నిజ ప్రతులతో పాటు ఒక జత నకలు ప్రతి, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామంలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

**బోథ్,ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ శుక్రవారం సోనాల మండలంలోని పలు బాధిత కుటుంబాలకు పరామర్శించారు. పార్డీ-కే గ్రామంలో గత కొన్ని



రోజుల క్రితం మరణించిన మాజీ ఎంపీటీసీ.మెస్రం భీమ్ బాయి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అడిగి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చింతల్ బోరి గ్రామంలోని కోరుట్ల పూజ, కంబ్లే సోపాన్ కుటుంబాలను సైతం పరామర్శించి మరణానికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎంపీ వెంట బీజేపీ బోథ్ మండల అధ్యక్షులు బోరే రవీందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీవీ రమణ, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు కలరు.

### దివ్యాంగుల సంక్షేమానికి

## ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్ :**

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, దివ్యాంగుల కోసం ఉచిత కృత్రిమ అవయవాలు, సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఈ శిబిరం ద్వారా దివ్యాంగులకు చేయూత అందించడం సంతోషంగా ఉందని, సమగ్ర శిక్ష తెలంగాణ, అలింకో సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.




## బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఆగస్టు 29 మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన బ్యాంకుల వారీగా పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపి, ఎన్ఎల్ఎం, పిఎం విశ్వకర్మ, కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్ (సిఐజి) పథకాల పురోగతిని బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్రికల్చర్ సెక్టర్ (క్రాప్ లోన్, అగ్రీటర్మ్లో, న్ అగ్రి ఇన్ఫ్రా, అగ్రి అన్సీలయరీ) కు సంబంధించి 1079.22 కోట్లు మొదటి త్రైమాసిక కాలంలో మంజూరు చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పూర్తయిన యూనిట్ల వివరాలను తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న యూనిట్లకు గల కారణాలు బ్యాంకులవారీగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న యూనిట్ల సమస్యలను సత్వరమే




పరిష్కరించి, రుణాలు మంజూరు చేయాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ లో కొత్త తరహా లోన్లు ఇవ్వాలన్నారు. జొన్నలు అధికంగా లభిస్తాయి కాబట్టి జొన్నలతో తయారయ్యే యూనిట్ ఏర్పాటు పై దృష్టి పెట్టాలన్నారు. మహిళా సంఘాలను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ సలోని చాబ్ర,ఆర్బిఐ ఎల్డిఓ ఎస్ రాములు,ఎల్డిఎం ఉత్పల్ కుమార్ దామ్, ఇండస్ట్రియల్ జిఎం పద్మభూషణ రాజు, డిఆర్డిఓ రాథోడ్ రవీందర్, డీఎంసీ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి మనోహర్,జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, నాబార్డ్ అధికారులు, జిల్లా అధికారులు, బ్యాంకు మేనేజర్స్,సిఎఫ్ఎల్సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా కోట్నాక భీమ్ రావు

## సేవలు చిరస్మరణీయం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్ :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పని చేసిన స్వర్గీయ



కోట్నాక భీమ్ రావు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పిల్లల పార్క్ లోని కొట్నాక భీమ్ రావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన 23వ వర్ధంతి కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, గిరిజన సంఘాల నాయకులతో కలిసి హాజరై భీమ్ రావు విగ్రహానికి పూజలు నిర్వహించి, పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా కోట్నాక భీమ్ రావు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి గిరిజన యువత భీమ్ రావు ను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసే ఆసిఫాబాద్ పేరును రాష్ట్రస్థాయిలో నిలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ బూత్ ఏర్పాటు చేయక పోతే

## ఎన్నికలకు దూరంగా ఉంటాం

**బోథ్, ఆగస్టు 29. సూర్య మేజర్ న్యూస్:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమ పల్లెలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని జీడిపల్లి గ్రామస్థులు పేర్కొన్నారు. బోథ్ మండలంలోని కరత్వాడ గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న జీడిపల్లి గ్రామస్థులు శుక్రవారం తహశీల్దార్ సుభాష్ చంద్రకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ పల్లెలో 100 శాతం ఆదివాసీలు ఉన్నారని, సుమారుగా 300 వరకు ఓటర్లు ఉన్నారని తెలిపారు. జీడిపల్లి నుండి కరత్వాడ ఆరు కిలోమీటర్ల దూరం ఉంటుందని ఇది తమకు దూరభారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయని యెడల ఎన్నికలకు దూరంగా ఉంటామని హెచ్చరించారు. ఈ అంశపై తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ద్యాగల నారాయణ, రాజ్ గొండ్ సేవ సమితి డివిజన్ అధ్యక్షుడు దుర్వ విశ్వేశర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా చూస్తాం

### మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**సారంగాపూర్,ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వైకుంఠాపూర్, కంకేట,తాంద్ర (జి )గ్రామాలలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం రోజు పర్యటించారు.వరద ప్రభావంతో కొట్టుకుపోయిన రోడ్లను నష్టపోయిన పంటలను నాయకుల తో



కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తానని,ఆయన హామీ ఇచ్చారు.కోతకు గురైన రోడ్లను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పునర్ నిర్మించాలని అధికారులను ఆదేశించాలని కోరుతానని ఆయన వెల్లడించారు. ఆయన వెంట పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,రమణారెడ్డి,దశరథ రాజేశ్వర్, రమేష్ రెడ్డి,సాద ప్రశాంత్,మిర్ధ సాయన్న,సురేందర్,చిన్నయ్య, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి చెందిన దేశంలో వైద్యం అందక విద్యార్థీ మృతి

### - గ్రామా లలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్

**మంచిర్యాల, 29 ఆగష్టు, సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసీ ప్రాంతాల్లో విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశంలో వైద్యం అందక విద్యార్థీ మృతి చెందడం పాలకులు తలవంచుకునే పరిస్థితి, వాతావరణ పరిస్థితులు వర్ష ప్రభావం ఎక్కువ ఉండడం వల్ల కలుషిత నీరు, దోమలు వల్ల అనేక వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున జిల్లాలో ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి, డెంగ్యూ లాంటి విష జ్వరాలు నివారించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం పంగిడిమాదార గ్రామంలో ఆశ్రమ పాఠశాలలో 6 వ తరగతి చదివే ఆత్రం అనురాగ్ ఎంజీఎం లో డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. చనిపోయిన మృతుని సోదరుడు ఆత్రం అబెడ్నిగో 3వ తరగతి హాస్పిటల్ లో అడ్మిట్ లో ఉన్నాడు. ఇలాంటి పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఈ జిల్లా అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఎప్పటి కప్పుడు ఇంటింటా సర్వే నిర్వహించి విష జ్వరాలు అరికట్టే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, కలిందర్ అలీ ఖాన్, రేగుంట చంద్రశేఖర్, ఇప్పకాయల లింగయ్య, జోగుల మల్లయ్య, లింగం రవి, మిరియాల రాజేశ్వర్ రావు, ముస్కె సమ్మయ్య, మిట్టపల్లి పౌలు, చాడా మహేందర్ రెడ్డి, కొత్తపల్లి మహేష్, మొగిలి లక్ష్మణ్, నర్సయ్య, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎంపీ వంశీకృష్ణ

**జైపూర్ ఆగస్టు 29 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లాలోని గోదావరినది వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ సందర్శించారు. అదే క్రమంగా జైపూర్ మండలం కుందారంలోని సుందిళ్ల బ్యారేజ్‌లోని నదీ ప్రవాహాన్ని పరిశీలించారు.అనంతరం వేలాల పుష్కర ఘాట్ సమీపంలో నీట మునిగిన వరి, పత్తి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతితో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు కచ్చితంగా ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో రైతులంతా అప్రమత్తంగా



ఉండాలని సూచించారు.కిష్టాపూర్ గ్రామ రైతు పిడుగుపాటుకు గురయినారని తెలిపారు. బాధిత రైతును ఆస్పత్రిలో పరామర్శించగా వైద్యులు ప్రస్తుతం తన ఆరోగ్యం కుదురుగా ఉందని చెప్పారని తెలిపారు.యూరియా సమస్యపై రైతులెవరూ ఆందోళన పడవద్దని తెలిపారు. కలెక్టర్‌తో చర్చించి,రైతులందరికీ యురియాఅందేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్ రావు, తాసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, ఎం ఏ ఓ మార్క్ గ్లాడ్ స్టన్, వివిధ శాఖల మండల అధికారులు, రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, చల్ల సత్యనారాయణ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**లక్షెట్టిపేట, ఆగష్టు 29,సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్



అశ్విని మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం ఆగష్టు 29న ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ధ్యాన్ చంద్ కి హాకీ మాంత్రికుడు, దిగ్గజ ఆటగాడు అనే పేర్లున్నాయని గుర్తు చేశారు. ఆయన సాధించిన అద్భుత విజయాలు దేశవ్యాప్తంగా ఉన్న అథ్లెటిక్స్, క్రీడా ప్రోత్సహితులకు స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని, ఒక ధ్యాన్ చంద్ లా ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. క్రీడలు శరీర దృఢత్వాన్ని, మనోధైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల జోనల్ ఎ జి ఎం అరవింద రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, అకాడమిక్ డీన్ సుధీర్, ప్రైమరీ ఇంచార్జి శైలజ, పి పి టి ఇంచార్జి అశ్విని, పి ఈ టి రమేష్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మలక్ చించోలి లో ఉచిత వైద్య శిబిరం

**సారంగాపూర్,ఆగస్టు 30,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మలక్ చించోలి గ్రామంలో శుక్రవారం రోజు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకురాలు కృపా రాణి తెలిపారు.వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు




ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు,ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి జమున, ఆశా కార్యకర్తలు సుజాత,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొనండి- మండల ప్రభుత్వ వైద్య అధికారులు

**మందమర్రి, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్.**

ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని దీపక్ నగర్ సబ్ సెంటర్ క్రింద మార్కెట్ ఏరియా లోని టీబీజీకేఎస్ భవన్ లో శనివారం నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ క్యాంప్ కు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రభుత్వ వైద్యాధికారులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా బీపీ , షుగర్, హెపటైటిస్, సిఫ్లస్, హెచ్ఐవి, సికిల్ సెల్, టిబి తేమడ పరీక్షలు, ఎక్స్ - రే లు చేయబడునని తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని పట్టణ ప్రాంత ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని దీపక్ నగర్ సబ్ సెంటర్ వైద్య అధికారులు, సిబ్బంది కోరారు.

## కోరిన కోరికలను తీర్చుతున్న కొరడి గణపయ్య

**భైంసా రూరల్,ఆగస్ట్ 29,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా భైంసా మండలం మాటేగాం గ్రామంలో స్వయంభుగా వెలసిన



కొరడి గణపయ్య కోరిన కోరికలను తీరుస్తూ వరసిద్ధి వినాయకునిగా పూజలందుకుంటున్నాడు.ప్రతి ఏటా ఆలయ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు.అలాగే స్వామి వారిని దర్శించుకోవడానికి ఆంధ్రా,మహారాష్ట్ర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో వస్తుంటారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుమారు లక్షల సంఖ్యలో భక్తులకు అన్నదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఆలయ కమిటీ సభ్యులు స్వామివారినీ నీళ్లతో నిమజ్జనం చేసి తిరిగి ఆలయంలో భద్రపరుస్తారు. తిరిగి వచ్చే సంవత్సరం వినాయక చవితి రోజున వేదమంత్రాలతో భక్తులకు దర్శనమిస్తారు.స్వామివారి సేవలో గ్రామస్తులు వినాయక చవితి ప్రారంభం మొదలు నుండి స్వామివారి నిమజ్జన వరకు గ్రామస్తులు స్వచ్ఛందంగా స్వామివారి సేవలో పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాకుండా స్వామివారి దర్శనం కొరకు వచ్చే భక్తులకు చేదోడు వాదుడుగా ఉంటూ వారి అవసరాలను తీరుస్తూ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**మందమర్రి, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి అని అన్నారు. గ్రాంధిక భాషలో వున్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలోని వున్న అందాన్ని తెలియచెప్పిన మహనీయుడని అన్నారు. ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషా ఉద్యమానికి మూల పురుషుడు, బహు భాషా శాస్త్రవేత్త, చరిత్ర కారుడు, సంఘ సంస్కర్త, హేతువాది అని ఆయన సేవలను స్మరించుకున్నారు. అలాగే ఇదే రోజున హాకీ మాంత్రికుడుగా పేరొందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈయన మొట్ట మొదటి సారిగా ఒలంపిక్స్‌లో గోల్డ్ మెడల్ ని భారత దేశానికి సాధించి పెట్టిన ఘనుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు అధ్యాపకుడైన జి శ్రీనివాస్ ను అధ్యాపకులందరూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాష,జాతీయ క్రీడా దినోత్సవం

**భైంసా టౌన్,ఆగస్ట్ 29,సూర్య మేజర్ న్యూస్**

గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసాలో ఘనంగా తెలుగు భాష మరియు క్రీడా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ కర్రోళ్ల బుచ్చయ్య అనుమతితో జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రఘునాథ్ మాట్లాడుతూ ఆనాడు తెలుగు భాష ఔన్నత్యానికి తెలుగు భాష ఎదుర్కొంటున్న వివిధ స్థితిగతులను గుర్తించి భాష యొక్క గొప్పతనాన్ని రాబోయే తరాలకు అందించాలని కృషి చేస్తూ గిరిజనులు ఎదుర్కొంటున్న భాష ఇబ్బందులను గుర్తించి వారికి సవరులు భాష వాచకాలను రచించారు తెలుగు భాష వాడుక భాష ఉద్యమానికి ఎంతో కృషి చేసిన వారి జయంతిని ఈ సందర్భంగా మనం వారిని స్మరించుకోవడం తెలుగు భాషను స్మరించుకోవడమేనన్నారు .అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం అయిన క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ గారి జయంతి సందర్భంగా వారు ప్రపంచ హాకీ క్రీడలో పేరు గడించిన గొప్ప క్రీడాకారులను వారు చేసిన అనేకమైన గోల్స్ గాని గారుతెచ్చిన గోల్డ్ మెడల్స్ గాని వరుసగా మూడుసార్లు ఒలంపిక్ క్రీడల్లో దేశానికి కప్పును తీసుకొచ్చిన గణత వార్దని అన్నారు వారు దేశానికి కీర్తి పతాకాన్ని తీసుకువచ్చారనేటువంటిది సందర్భంగా స్మరించారు ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు ఆరే రాజు,ఫిజికల్ డైరెక్టర్ డా.ఓం ప్రకాష్ సీనియర్ అధ్యాపకులు డా.భీమ్రావు,డా.పవన్‌కుమార్,యు.రవి కుమార్,డా.పిజి రెడ్డి, డా.శంకర్,డా.సంతోష్ కుమార్ ,డా.కల్పన,డా.నాహేద,దివ్య,శ్రావన్య, సురేందర్,రామ్మోహన్,మజర్,అబ్దుల్లా,ఆర్షియారాజయ్యా,కిషన్ ,వాహీద్,ఇర్ఫాన్ ,ఉజ్మా సమరీన్ ఇంకా విద్యార్థులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 15 లీటర్ల గుడుంబా స్వాధీనం. - నలుగురిపై కేసు నమోదు.

**గుడిహత్నూర్, ఆగస్టు 29 ,మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని మచ్చాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నేరడిగొండ తాండలో కొందరు వ్యక్తులు గుడుంబా తయారుచేసి అమ్ముతున్నట్లు విశ్వాసనీయ సమాచారం రావడంతో ఎస్ఐ శ్రీకాంత్ మరియు పోలీస్ సిబ్బంది శుక్రవారం అనుమానాస్పద ఇళ్లల్లో దాడి నిర్వహించగా 15 లీటర్ల గుడుంబా స్వాధీన పరుచుకున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.నేరడిగోండ తాండా కు చెందిన రాథోడ్ రమేష్, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ క్రిష్ణ, ఆడే లక్ష్మీ బాయి వీరి వద్ద నుండి 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని వీరిపైకేసు నమోదు చేశామన్నారు. మండలంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా గుడుంబా తయారుచేసి అమ్మితే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.

## ఘనంగా ద్యాన్ చంద్ జయంతి వేడుకలు

**దస్తూరాబాద్ ఆగష్టు 29 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మున్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా క్రీడ దినోత్సవంను నిర్వహించారు.ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా,వ్యాయమ ఉపాధ్యాయులు నవీన్ ను సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మల్లేష్, మల్లేష్ భూమన్న, సుగుణాకర్, నాగరాజు, పుష్పలత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## స్పాట్ అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోండి :ఆరే శ్రీనివాస్.

**గుడిహత్నూర్ ఆగస్టు 29 మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లలో స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఆరే శ్రీనివాస్ తెలిపారు.ఆరవ తరగతిలో మిగిలిన సీట్ల కొరకు మరియు ఇంటర్ ఫస్టియర్ ఎంఈసి, సిఈసి లలో మిగిలిన సీట్లలో అడ్మిషన్ కావాల్సిన వారు శనివారం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కు సంప్రదించాలన్నారు.

## పాలకురాల తేజాపూర్‌కు రోడ్డు వేయండి - భారీ వర్షాలకు కంకర తేలిన రోడ్డు.

**నేరడిగొండ ఆగస్టు 29 సూర్య మేజర్ న్యూస్.** మండలంలో భారీ వర్షాలకు రోడ్లు కంకర తేలి అధ్వానంగా మారాయి. మండలంలోని తేజపూర్ బస్టాండ్ నుండి బుద్ధికొండ రోడ్డు వరకు వేసిన మట్టి రోడ్డు భారీ వర్షాలకు ఎర్ర మొరము నీటి ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయి రోడ్లు నడవ రాకుండా అధ్వాన్నంగా మారాయి. గతంలో పాలకులు తేజపూర్ బస్టాండ్ నుండి బుద్ధికొండ రోడ్డు వరకు తారు రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి రోడ్డు పనులకు నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు తప్ప రోడ్డు వేయలేదని గ్రామస్తులు వాపోతున్నారు. మండలానికి ఒకరు ఎమ్మెల్యే, ఇంకొకరు ఇన్చార్జి ఎమ్మెల్యే అయి ఉండి తేజాపూర్ రోడ్డు మాత్రం వేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా పాలకులారా తేజాపూర్ కు రోడ్డు వేయాలని పాలకులను తేజపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

